నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 18 జూలై 2023



ఊరి కోసం చెత్త సేకరించిన సర్పంచ్

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో స్థానిక సర్పంచ్ వసంత భర్త టిఆర్ఎస్ నాయకులు సోమవారం గ్రామంలో ట్రాక్టర్ తో చెత్త సేకరించారు గ్రామపంచాయతీ కార్మికులు గత 12 రోజులుగా సమ్మెలో ఉన్నారని అందుకోసం గ్రామంలో పేరుకుపోయిన చెత్తను స్వయంగా గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామము పరిశుభ్రత కోసమే చెత్త సేకరించినట్లు ఆయన తెలిపారు ఎక్కడ నిల్వ ఉండడంవల్ల ఈగలు దోమలు ఎక్కువై రోగాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు అందుకోసమే చెత్తను సేకరించినట్లు ఆయన తెలిపారు.



కల్వకుర్తి బరిలో రేవంత్ రెడ్డి

- అనుహ్యంగా పీసీసీ అధ్యక్షులు తెరపైకి
- కల్వకుర్తి నియోజకవర్గమంతా ఇదే చర్చ
- సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి , వంశీచంద్ రెడ్డి మధ్య పోటీ తప్పించడానికే..
- కంగు తింటున్న అధికార విపక్షాలు





తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి కల్వకుర్తి నుంచి ఎన్నికల బరిలోకి దిగనున్నారనే ప్రచారం ఊపందుకున్నది. గతంలో టీడీపీ అధ్యక్షులుగా ఉన్న ఎన్టీ రామారావు ఇక్కడి నుంచి పోటీ చేసి ఓడిపోయిన చరిత్ర ఉంది.మరో నాయకుడు కాంగ్రెస్ ఉద్దండుడు మాజీ ఎంపీ జైపాల్ రెడ్డి సైతం ఇక్కడి నుంచి పోటీ విజయం సాధించారు.రాజకీయంగా అత్యంత చైతన్యం కలిగిన నాయకులు ఇక్కడి నుంచి పోటీ చేయడం సాధారణమే. అయితే కాంగ్రెస్ నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వంశీచంద్ రెడ్డి ఒకవైపు ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి, కల్వకుర్తి నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పోటీని నివారించడానికి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి రంగంలో దిగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది.

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / కల్వకుర్తి రూరల్

కల్వకుర్తి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ ప్రాంత ఓటర్లు ప్రతిసారి విలక్షణ తీర్పు ఇస్తుంటారు. ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టి రామారావు ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ ఊపు మీద ఉన్న సమయంలోనూ కల్వకుర్తి నుంచి పోటీ చేసిన ఎన్టి రామారావును కాంగ్రెస్ నాయకులు చిత్తరంజన్ దాస్ ఓడించారు. జాతీయ పార్టీలు పోటీ పడినా స్వతంత్ర అభ్యర్థి కిష్టారెడ్డిని గెలిపించిన చరిత్ర ఈ నియోజకవర్గానికి ఉంది. ఈసారి కల్వకుర్తి నుండి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పోటీ చేసి గెలిచి చరిత్ర సృష్టించాలన్న తలపుతో పిసీసీ అధ్యక్షులు ఉన్నారని నియోజకవర్గం ప్రజలు రాజకీయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామం. కల్వకుర్తి నియోజక వర్గానికి సమీపంలో ఉంటుంది. మిడ్జిల్ జెడ్పిటిసిగా రాజకీయ జీవితం ప్రారంభించిన రేవంత్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీగా కొడంగల్ నుండి ఎమ్మెల్యేగా మల్కాజిగిరి నుండి ఎంపీగా విజయం సాధించి ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కల్వకుర్తి నుండి పోటీ చేస్తే ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. అటు బీఆర్ఎస్ ఇటు బీజేపీలకు చెమటలు పట్టడం ఖాయం. ఐదు సంవత్సరాలుగా ప్రజలకు దూరంగా ఉన్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వంశీచంద్ రెడ్డి సైతం ఇక్కడి నుంచి టికెట్ ఆశిస్తున్నాడు. అయితే ఎమ్మెల్యేగా ఓడిన తర్వాత నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటూ వస్తున్న వంశీచంద్ రెడ్డి కి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినా గెలవడం కష్టమని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో నాయకుడు ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేసిన సుంకి రెడ్డికి అవకాశం ఇస్తే గెలవడం సులభం అనే వాతావరణం ఉంది. ఢిల్లీలో రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న తర్వాత కల్వకుర్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. కల్వకుర్తి పట్టణం అంతా జరిగిన ర్యాలీ ఎన్నికల వేలను తలపించింది. రేవంత్ రెడ్డి అయినా సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి అయిన ఇక్కడి నుంచి సునాయాసంగా గెలుస్తారన్న చర్చ ఉంది. రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే అవకాశం కల్పిస్తామని ప్రకటన చేశాడు. బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అయితే ఆయన గెలుపు నల్లేరు మీద నడకే. ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పట్ల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారు. టిఆర్ఎస్ నాయకులను సమన్వయం చేసుకోక పోవడంతో పాటు ఒంటెద్దు పోకడ తో వ్యవహరిస్తున్నాడనే విమర్శలున్నాయి. ఇంకా ఇక్కడి నుంచి గోలి శ్రీనివాస్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్‌లు సైతం టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. బీజేపీ నుంచి టీ ఆచారి మరోసారి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఐదు సార్లు పోటీ చేసి ఓడిపోయిన ఆచారి బీజేపీ అధిష్టానం బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇవ్వడంతో ఆయన ఢిల్లీకి పరిమితమయ్యారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రాంతానికి ఆయన ఒరగబెట్టింది ఏమీ లేదు. బీఎస్పీ సైతం ఇక్కడి నుంచి పోటీలో నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం చేస్తాం

- స్కూల్ స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షులు విజయకుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం చేస్తామని స్కూల్ స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షులు విజయకుమార్ అన్నారు. స్కూల్ స్వీపర్లు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 22వ రోజుకు చేరింది. సోమవారం టిటిడి కళ్యాణ మండపం ముందు జరుగుతున్న సమ్మె దీక్షలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ దీక్షలో స్కూల్ స్వీపర్ల సంఘం గౌరవ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడారు స్కూల్ స్వీపర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. 22 రోజులుగా స్కూల్ స్వీపర్ల నిరాహార దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం చోద్యం చూస్తుందని వారు ఆరోపించారు. నెలకు 1623 రూపాయలు 4000 రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం చేతులు దులుపుకుందని అన్నారు. మంత్రులు ఎర్రవల్లి దయాకర్ రావును, శ్రీనివాస్ గౌడ్ ను, హరీష్ రావును ఎన్నోసార్లు స్కూల్ స్వీపర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తామని అనేక దబాలుగా హామీలు ఇచ్చారు కానీ ఇప్పటికీ స్పందించలేదన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న స్కూల్ స్లీపర్లకి కనీస వేతనం రూ. 27 వేలు, 60 సంవత్సరాలు నిండిన స్లీపర్ అందరికీ బెనిఫిట్ 15 లక్షలు ఇవ్వాలన్నారు.మరణించిన స్థానంలో వారి వారసులకు ఎలాంటి చర్చలు లేకుండా ఉద్యోగం ఇచ్చేదాకా స్లీపర్లందురం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు .ఈ కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎస్ చంద్రాయుడు, మండల నాయకులు బాలరాజు, నారంపేట అధ్యక్షులు ఆంజనేయులు, మన్యం వనపర్తి అధ్యక్షులు బాలగౌడ్ ,బాల్ నాగయ్య,జయమ్మ వెంకటమ్మ, సుశీల, నాగరత్నం ,యాదగిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం : టీఎస్ యూటీఎఫ్



నవతెలంగాణ మహబూబ్ నగర్

గురుకుల విద్యాసంస్థలు పనిచేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని టీఎస్ యుటీఎఫ్ నాయకులు హెచ్చరించారు. సోమవారంగురుకుల సమస్యల పరిష్కారం కోసం యుటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో టీటీడీ కళ్యాణమండపం వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. ఈ నిరసన దీక్షా శిభిరాన్ని ఉద్దేశించి టి.ఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటేష్, జిల్లా ప్రధాకార్యదర్శి కె.రవికుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారు. గురుకుల విద్యార్థుల విజయాలు వెనక ఉపాధ్యాయుల శ్రమ ఉంది కానీ దానికి తగ్గ ఫలితం లేదని గురుకులాల్లో అనేక సమస్యలు పరిస్కారానికి నోచుకోలేదని అన్ని మేనేజ్మెంట్ లకు సంబంధించిన గురుకులాలను ఒకే గొడుగు క్రిందికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒక్కో సొసైటీ లో ఒక్కో రకంగా పరిపాలన ఉందని భోదనా సమయాల్లో సైతం ఏకరూపత లేదని కొత్త విద్యా సంస్థలు అన్ని అద్దె భావనాల్లో ఉన్నాయని రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, గెస్ట్ పార్ట్ టైం టీచర్లు పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం టీఎస్‌టీయూఎఫ్ రాష్ట్ర బీసీ గురుకులాల కన్వీనర్ సృజన మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల శ్రమకు తగిన ఫలితం లేదన్నారు. నిర్వహణలో ఏమాత్రం తేడా వచ్చినా పనిష్మెంట్ తీవ్రంగా ఉంటుందని ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక వత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కిష్టయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులపై వత్తిడి భోదనేతర పనులభారం తగ్గించాలని స్వేచ్చగా పనిచేసే వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షకు గురుకులాల జిల్లా కన్వీనర్ షేక్ జావెద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. ఉమాదేవి,రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి వి. భాస్కర్, జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు హన్మంత్ నాయక్, ఖాదరయ్య, కృష్ణ, వివిధ గురుకులాల నాయకులు భాస్కర్,భవాని, నాగవేణి, నర్సింహా చారి, జైపాల్ రెడ్డి, ఫరూక్, జ్యోతి, మాలిక్ పాష, శ్యామల, కె. కృష్ణయ్య వివిధ మేనేజ్ మెంట్ల కు చెందిన గురుకుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన నియమాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలో గత 12రోజులుగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ శేఖర్, కేవీపీఎస్ జిల్లా నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలుపడంతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పరుశరాములు మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికులు అడిగే దాంట్లో న్యాయం ఉందని.. వారి ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అట్టడుగు వర్గాల వారు అని అందుకే ప్రభుత్వం వారి నిరసన సమ్మెకు విలువ ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలోకేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు వెంకటయ్య, ఊరుకొండ మండల పంచాయతీ కార్మికులు పరశురామ్, ఆంజనేయులు, సత్యనారాయణ, బాలస్వామి, ఆంజనేయులు, సంజన్న, వెంకటయ్య, బాలయ్య, ఎల్లమ్మ చెంద్రయ్య, ఆంజనేయులు, తిరుపతమ్మ, ఆంజనేయులు, మల్లమ్మ, వెంకటమ్మ, ధార చెన్నయ్య, జంగయ్య, నరసింహ, జ్యోతి,, సువర్ణ, నారాయణ, కృష్ణయ్య, వెంకటయ్య, జంగయ్య, బాలయ్య, రాములు, కృష్ణమ్మ, రాములు పాల్గొన్నారు.



పరిష్కరించాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధికసమ్మె 12వ రోజు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు సమ్మెలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామ పరిశుభ్రతలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర కీలకమైందని, వారు గ్రామాలను శుభ్రపరిచినప్పుడే గ్రామాల లోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఖర్చుల నిమిత్తం 20,000 రూపాయలను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గ్రామపంచాయతీ కార్మికులకుఅందజేశారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, ఎంపీటీసీలు రవికుమార్, శశికళ శివశంకర్, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం ,అశోక్ రెడ్డి, ఈశ్వర్ ,గ్రామపంచాయతీ కార్మికులు ఇంద్రకంటి బాలస్వామి ,చంద్రయ్య, ఎల్లమ్మ ,సిద్దయ్య, చేన్నమ్మ పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

చిన్నరేవెల్లిను మండలం చేయాలి

- గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని అతిపెద్ద గ్రామమైన చిన్న రేవెల్లి గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు .మండల కేంద్రానికి వెళ్లాలంటే 15 కిలోమీటర్లు అవుతుందని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.అవకాశం ఉన్న చిన్న రేవల్లి నూతన మండలం ఏర్పాటు కావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.. మండలం ఏర్పాటు కొరకు ఏడుగురు ఎంపీటీసీలు మద్దతు అవసరమని ఆయన తెలిపారు.. ఒకవేళ ఏడుగురు ఎంపీటీసీల గ్రామాలు చిన్న రేవల్లి మండల సాధనకు మద్దతు తెలిపితే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.. ఒకవేళ ఏడుగురు ఎంపిటిసిల మద్దతు ఉన్నప్పటికీ తాను ముందడుగు వేయకపోతే అసలు ఓట్లు అడగనని చెప్పారు లక్ష్మారెడ్డి..ఇవాళ హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన చిన్న రేవల్లి గ్రామ పెద్దలు యువకులు ఇతర గ్రామపంచాయతీ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. ఈ సందర్భంగా గతంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నూతన మండల ఏర్పాటు జరిగిందని పరిపాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. ఇప్పటికే కొన్ని గ్రామాలు మండలాలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నాయి.. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కూడా చాలా గ్రామాలు మండల కేంద్రాలుగా గుర్తించాలని ఆందోళన చేపట్టాయి.. ఈ సందర్భంగా చిన్న రేవల్లి నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని చిన్నరేవల్లి అలాగే పలు గ్రామాల సర్పంచులు, నాయకుల సంతకాల సేకరణతో కూడిన తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో చిన్న రేవల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ చంద్రమౌళి,డిప్యూటీ సర్పంచ్ దండు కృష్ణయ్య, ఎంపీటీసీ సుగుణమ్మ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ నాయక్ గ్రామ వార్డు మెంబర్లు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

హామీ ఇచ్చి కార్మికులను మోసం చేసిన కేసీఆర్

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్ష

మహబూబ్ నగర్ : తెలంగాణ పోరాటాలలో రథచక్రాలను ఆపి పోరాడి హక్కుల కోసం సమ్మె చేసిన ఆర్టీసీ కార్మికులకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆమె ఇచ్చి మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ పోరాటం ఉవ్వెత్తున సాగడానికి ఆర్టీసీ కార్మికుల సమ్మె ఒక ప్రధాన భాగం అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే మా బ్రతుకులు మారుతాయని అనుకున్న కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచి వారి కి తీరని నష్టం చేస్తున్నారని వారు అన్నారు. స్వరాష్ట్రంలో నష్టపోతున్న కార్మికులు 2000 సంవత్సరంలో 50వేల మంది 56 రోజులపాటు సమ్మె చేస్తే ఈ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయాన పిలిచి వారికి హామీ ఇచ్చి మరిచారని వారు మూడేళ్ల గడిచిన కార్మికులు కన్నీళ్ళతో ఉద్యోగం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే డి ఎ ఆర్టీసీ కార్మికులకు 12 డిఏలు పెండింగులో ఉన్నాయని వారు తెలిపారు. ఈ ,9 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 12,694 మంది కార్మికులు పదవి విరమణ పొందుతే కొత్త ఉద్యోగులు కల్పించని ఈ ప్రభుత్వం ఉన్న కార్మికులపై పనిభారం మోపి వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. ప్రతి కార్మికుడు 14 నుండి 16 గంటలు పని చేసిన ఓటీ ఇవ్వని ఈ ప్రభుత్వం వారి కుటుంబాలలో పేదరికం పెంచి పోషిస్తుందని వారు ఆరోపించారు. సంస్థ లాభాలలో ఉందని చెప్పుకునే ఈ ప్రభుత్వం వారికి ఇవ్వాల్సిన పొదుపు డబ్బులు, సిఆర్‌పిఎస్,పిఎఫ్ వంటిలో జమైన మొత్తం 300 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వమే మింగేసిందని ఆరోపించారు. తెలంగాణ వ్యతిరేకించిన ఆంధ్ర కార్మికులు ప్రభుత్వంలో కలిసి నెలకు లక్ష రూపాయలు జీతం తీసుకుంటుంటే పోరాడి సాధించుకున్న మన రాష్ట్రంలో కార్మికుల కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని వారు అన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, మీడియా కన్వీనర్ సిజే బెనహర్ పాల్గొన్నారు.



కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా... నిరంతర వెలుగుల బీఆర్ఎస్ కావాలా

- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్
- కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు చూసిన రైతులు
- టిఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆనందం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు చీకటి రాత్రులు చూసిన రోజులు రైతులు గుర్తు చేసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం ఓబులాయపల్లి రైతు వేదికలో రైతుబంధు సమితి ఆధ్వర్యంలో 3గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ రైతు అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ప్రసంగించారు. గత ఉమ్మడి పాలనలో ఈ రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వారు అన్నారు. కరువు కటిక చీకటి ఎండిన పంటలు అన్నదాతల ఆకలి కేకలు వారి పాలనలోనే మనం చూసామని తెలిపారు. తెలంగాణ సాధించుకున్న మన ప్రభుత్వం రైతులకు మూడు పంటలు పండించే విధంగా నాణ్యమైన 24 గంటల కరెంటు అందించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మూడు గంటలు ఇస్తే చాలు అన్నవారికి ఓటు వేస్తారా అన్నదాతల కుటుంబాల్లో ఆనందం నింపిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తారా తెలుసుకోవాలని ప్రజలను కోరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే చీకటి రోజుల జీవితాలు చూస్తామని వారు తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేస్తూ బంగారు తెలంగాణ పాలన సాగుతున్న ఈ రాష్ట్రంలో మరో ఏ పార్టీకి అవకాశం లేదని వారు అన్నారు. ఎన్నికలు వస్తాయంటే చాలు ఫోటోలో నుంచి పాములు వచ్చిన మాదిరిగా రాజకీయ పార్టీలు వస్తాయని ప్రజలు వారిని చూసి నమ్మొద్దని తెలిపారు. ఎప్పుడు మీకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఎంపీపీ సుధాశ్రీ, రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, వైస్ ఎంపీపీ అనిత పాండురంగారెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు అల్లావుద్దీ, సర్పంచులు రమ్య, చంద్రకళ, నాయకులు రవీందర్ రెడ్డి, రాఘువేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : రైతుల వ్యవసాయానికి మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలనా 24 గంటలు ఇచ్చే టీఆర్ఎస్ పార్టీ కావాలనా రైతులు ఆలోచించాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పరిపాలనలో రైతులకు మూడు గంటల కరెంటు మాత్రమే ఇచ్చిందని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 24 గంటలు ఉచిత విద్యుత్తు ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు విద్యుత్తు 24 గంటలు రావడం లేదని అనడం సిగ్గుచేటని అన్నారు బేసరత్తుగా ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలే కాకుండా వికలాంగులకు ఆసరా పింఛన్లు అందిస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పాలనలో సాగునీరు లేక రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారని అన్నారు నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు అందించి దేశానికి అన్నం పెట్టే తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్ డైరెక్టర్ కొండ లక్ష్మయ్య ఎంపీపీ బాలరాజ్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ రైతుబంధు మండల అధ్యక్షులు రాజు యాదవ్ కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ టిఆర్ఎస్ నాయకులు సత్యం జంబులయ్య పలువురు పాల్గొన్నారు

బాలానగర్ : మండల పరిధిలోని ఉడిత్యాల రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన రైతుల సభలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరై ప్రసంగించారు. మూడు గంటల కరెంటు ఇచ్చి అన్నదాతలను ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా, వ్యవసాయానికి నిరంతర వెలుగులు ప్రసరింపజేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా అని ప్రజలు రైతులు గ్రామాల్లో చర్చ జరపాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్నా కాంగ్రెస్ విధానాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాకర్లపాడు, రాజాపూర్, బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాలలోని రైతు వేదికల వద్ద నిర్వహించిన సమావేశాలకు గౌరవ మహబూబ్ నగర్ ఎంపీ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారితో కలసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఆయన వెంట డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జీసిసి చైర్మన్ వాల్య నాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు నర్సింగ్ రావు సూపర్ ప్రకాష్ ఆవుల నర్సింలు నరేందర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్ జగన్ పటేల్ వి శరణ్య పలువురు పాల్గొన్నారు





గ్రామ పంచాయితీ కార్మికుల అర్ధనగ్న నిరసన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అర్ధ నగ్నంగా నిరసన వ్యక్తం చేసినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.సోమవారం 12వ చేరిన సందర్భంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం లో గ్రామవంచాయతీ కార్మికులు అర్ధ నగ్నంగా నిరసన తెలిపారు. సమ్మెకు మద్దతుగా కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య, ఐద్వా ప్రధాన కార్యదర్శి వి. పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి హనుమంతు మాట్లాడుతూ 12 రోజులపాటు గ్రామాలను గల్లి గల్లి లో శుభ్రం చేసే కార్మికులు సమ్మెలో ఉంటే ప్రభుత్వానికి కనికరంలేదన్నారు. ఇకనైనా ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరి అన్నింటిని యధావిధిగా కొనసాగించాలన్నారు. ఇది నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరి ప్రభుత్వమే ఇవి ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పోస్ట్ ఆఫీస్ లో బీమా పథకం వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, ఐఎఫ్‌టీయూ/గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటరాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పాండు,సీఐటీయూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బాల నాగయ్య, పెంటయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు, జరీనా బేగం, సంతోష, రాగిణి తదితరులు పాల్గొన్నారు,

బాలానగర్ : పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం ష్కరించక పోవడంతో గత 12 రోజుల నుండి బిక్షాటన రహదారిపై ధర్నా మోకాళ్లపై నిరసనలు తెలిపినప్పటికీ ప్రభుత్వం పాటించుకోకపోవడంతో సోమవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగుతుందని కార్మికులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలు పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెను ప్రభుత్వం గుర్తించి వెంటనే వారి సమస్యలను ప్రభుత్వం



అన్నదానం కోసం కూరగాయలు, బియ్యం వితరణ

పెబ్బేరు : పెబ్బేరు పట్టణంలోని చెలిమిల్ల శివారులో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అలువాల సత్తన్న గౌడ్ (రియల్ ఎస్టేట్) కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కోసం శాశ్వత కూరగాయలు వితరణ చేశారు. అదేవిధంగా బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి పెబ్బేరు 10బియ్యం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు వేణుగోపాలస్వామి ఆలయ కమిటి తరవున అన్నదాన నిర్వహిస్తున్నందుకు శాశ్వత కూరగాయ దాతగా ముందుకు వచ్చిన సత్తన్న గౌడ్‌ను, 10 ప్యాకెట్ల బియ్యం వితరణ చేసినటువంటి బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. వీరికి శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



22న సాయిచందు సంస్మరణ సభ

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో ఈ నెల 22న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ సంస్కరణ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన మిత్రబృందం తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని కలిసి ఆహ్వానించారు. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సాయిచంద్ భార్య రజిని వస్తున్నదని, కావున వివిధ గ్రామాల ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సత్యనారాయణ, విజయ్, రవి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక వ్యక్తి మరణించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జూరాల గ్రామానికి చెందిన శంకర్(50) సోమవారం ఉదయం తన సొంత పొలానికి వెళ్లగా విద్యుత్ వైర్లు నేలపై పడ్డాయని, వర్షం కురవడంతో అట్టి తీగలకు అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ ఘాతానికి గురై మరణించినట్లు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. మృతిని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామ సమీపంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం వైస్ ఎంపీపీ కోటేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, రేచింతల సింగల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, శృతి జ్యువెలర్స్ అధినేత గాడి లక్ష్మీనారాయణ, బాలకృష్ణ పురం సర్పంచ్ తుకారం నాయక్, ఆరేపల్లి గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, మరియు చెట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల గుడుల నిర్మాణానికి రూ.లక్ష విరాళం



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని చెలిమిల్ల, కిష్టారెడ్డిపేటలో నూతనంగా నిర్మిస్తున్న (కరెమ్మ, పెద్దమ్మ, కోటమైసమ్మ) గ్రామదేవతల ఆలయాల నిర్మాణ నిమిత్తం తమవంతుగా లక్ష రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అందించారు. మూడు రోజుల క్రితం వనపర్తి నియోజకవర్గ నాయకులు పెద్దమందడి ఎంపీపీ మెగారెడ్డి మూడు లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ రామకృష్ణ, 5వ వార్డ్ కౌన్సిలర్ గోపిబాబు, నాగిరెడ్డి, కురుమూర్తి, రమేష్ గౌడ్, కంచె మోహన్ నాయుడు, నాగ రాములు, తిమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి దేవి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు వీరంపేట చౌడేశ్వరి ఇలవేల్పుగా వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆషాఢ మాసం కృష్ణ పక్షం అమావాస్య తది శ్రీ చౌడేశ్వరి దేవి జయంతోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని తొగట వీర క్షత్రియ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవికి ఉదయం పంచామృత్ అభిషేకం, సుగంధ ద్రవ్య సాహిత హరిద్ర చందన కస్తూరి దవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూల మాలలతో అందంగా అలంకరించి తదుపరి అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళ సోదరీమణులకు సామూహిక కుంకుమ అర్చన నిర్వహించారు. కుంకుమ అర్చన అనంతరం సంఘం సభ్యులు, అమ్మవారి భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు, అమ్మవారి భక్తులకు శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

యూత్ చూడో -బూత్ జూడో కార్యక్రమం

నవతెలంగాణ -ఆత్మకూర్



అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు గ్రామంలో సోమవారం తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటికి యూత్ జూడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యామ్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రకాశం, బీసీ సెల్ అధ్యక్షులు పి.విష్ణు, గ్రామ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాల పోరాటాలకు సిద్ధం కావాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్**

నవతెలంగాణ -వీపనగండ్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బర్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఐ(ఎం) మండల పార్టీ సభ్యుల శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ప్రతి సంవత్సరం పార్టీ సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే బొల్లారం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా ధరలు పెరిగిపోతున్నారు. గతంలో యూపీఏ వన్ ప్రభుత్వ హయాంలో ధరలు పెంచాలంటే ధరల నియంత్రణ కమిటీ ఉండేదని ఆ కమిటీలో చర్చించాక ధరలు పెంచే వారన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బీజేపీ అధికారంలోకి వచ్చాక ధరల నియంత్రణ కమిటీ



ఎత్తివేయడంతో తెలివిడిగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగిపోతున్నాయని, నిత్యవసర ధరలు కూడా పెరిగిపోతున్నాయని, సామాన్యులకు గుదిబండగా మారాయన్నారు. నిత్యవసర ధరలు పెరగకుండా ధరలు స్థిరీకరణ ఉండేందుకు బడ్జెట్లో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ధరలను నియంత్రించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదార విధానాల వల్ల దేశంలో 40 కోట్ల చిల్లర వ్యాపారస్తులు వీధిన పడ్డారన్నారు. పట్టణాల్లో షాపింగ్ మాల్స్‌లో తక్కువ సరుకులు అందుతాయనెపంతో ఏర్పాటు చేసి 2వేల రూపాయలు సరుకులు కొంటే కొన్ని సరుకులు తక్కువగా ఇస్తూ మిగతా సరుకులుపై ఎక్కువ మొత్తంలో పేదల నుంచి వసూలు చేసి దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ షాపింగ్ మాల్స్ పట్టణాలకి కాకుండా గ్రామాలకు, మండల కేంద్రాలకు కూడా రావడం జరుగుతుందని, దీంతో చిల్లర వ్యాపారస్తులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి రాకముందు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పిందని అన్నారు. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ పేదలపై భారాలు మోపుతుందన్నారు. దళితులు, గిరిజన, మైనార్టీలపై, మహిళలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. యూసీసీ వల్ల హిందువులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. చట్టాన్ని పార్లమెంట్లో అమలు చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ఇతర లౌకిక పార్టీలతో కలిసి వ్యతిరేకించడం జరుగుతుందన్నారు. ఎన్నికల లబ్ధి కోసమే ప్రభుత్వం యూసీసీని తీసుకురావడం జరుగుతుందన్నారు. హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలు సృష్టించేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతన్నకి ఏకకాలంలో రుణమాఫీ, డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందిన్నారు. గృహలక్ష్మి పథకం తీసుకొచ్చి విడతలవారీగా ఇస్తామని చెప్పడం సరికాదని, ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. వృత్తి కులాలకు చాలామంది లక్ష రూపాయల రుణం కోసం కులం,



ఆదాయ సర్టిఫికెట్లు సరైన టైంలో అందకపోవడంతో దరఖాస్తు చేసుకోలేదని, అందరికీ లక్ష రుణం చెల్లించాలని, అదేవిధంగా దళితబంధు కూడా అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతన చట్టం పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.19,500 చెల్లించాలని, చదువుకున్న కారోబార్‌లకు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో చేపట్టే ఆందోళన పోరాటాలకు సీపీఐ(ఎం)పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ పాషా, మురళి, శాంతమ్మ, సంగినేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి, మండల నాయకులు రామచంద్రయ్య గౌడ్, ఆశన్న, శేఖర్ రెడ్డి, నాగరాజు, వి.కృష్ణయ్య, రాములు, వెంకటస్వామి, బాలగౌడ్, ఖాజా హుస్సేన్, రవిప్రసాద్, సిహెచ్.వెంకటయ్య, నిరంజన్, రాముడు, రామకృష్ణ, తిరుపతయ్య, జానీ, నాగరాజు, శివ, ముత్యాలు, చిట్టెమ్మ, వెంకటమ్మ, కృష్ణమ్మ, రేవతమ్మ తదితరులు పాల్గొన్నారు

కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి

- **కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ**

నవతెలంగాణ -వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వనపర్తిలో కేవీపీఎస్ సంఘం సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పారిశుద్ధ్య గ్రామీణ వ్యవస్థలో అనేక పథకాలు సాధించిందని, సాధించిన ఆ పథకాల వెనకాల గ్రామ పంచాయతీ కార్మికుల కృషి ఉందన్నారు. ఈ విషయం ప్రభుత్వం గుర్తించాలని, తక్షణమే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కేవీపీఎస్ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కార్మికులకు భరోసా ఇచ్చారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ కార్మికుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందని తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఈనెల 21న ఛలో కలెక్టర్ కార్యాలయాలకు పిలుపునిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు శివ, శరత్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు రామచంద్రయ్య, హనుమంతు నాయక్, శ్రీనివాసుల్ను, నాగరాజు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -వనపర్తి

విద్యారంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.కిరణ్ విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలోని జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ అధ్యక్షతన సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు 10 సంవత్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు, విద్యావోత్సవాలను కోట్ల రూపాయలు వేచించి ఘనంగా ఏర్పాటు చేసిందే తప్ప విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు వహిస్తున్నాయి. సరైన వసతులు లేక సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో ఫుడ్ పాయిజన్‌తో, పాము కాటుకు విద్యార్థులు బలవుతూ ప్రాణాలను వదిలేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. ఎన్ని ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుంది. పాముకాటుకు గురైన వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థి మహేందర్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో, గురుకులాల్లో అధికారుల పర్యవేక్షణ లేకే రాష్ట్రంలో



ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ...మన ఊరు-మనబడి-మన బస్తి పథకాన్ని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింప చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి జిల్లా నాయకులు ఈశ్వర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని శివాలయంలో పూజలు



పెబ్బేరు: పెబ్బేరు మండలం పరిధిలోని కొత్త సూగూరు గ్రామంలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసి వనపర్తి నియోజకవర్గంలో రైతులు సంతోషంగా సాగు చేసుకోవాలని కొత్త సూగూరు గ్రామంలో శివాలయం గర్భగుడిలో శివుడు మునిగేటట్టుగా గ్రామ రైతులు ప్రజలు అందరూ నీళ్ళు పోసి గంగాపూజా కార్యక్రమం నిర్వహించి శివుడికి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, రైతులు, యువతి యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు



వీపనగండ్ల : కొత్తకోటలో ఉన్న వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలను సోమవారం ఎంపీపీ కమలేశ్వరావు, వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి సందర్శించారు. అక్కడున్న విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నెలకొన్న సమస్యలను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఇంటర్ చదివే విద్యార్థులను ఇతర చోటికి తరలించేందుకు కృషి చేయాలని కోరారు. పాము కాటు గురైన విద్యార్థి నిమ్స్‌లో చికిత్స పొందుతూ మెరుగు పడుతుందన్నారు. విద్యార్థి మహేందర్ ఆరోగ్య పరిస్థితిని ప్రజా ప్రతినిధులు ఆసుపత్రిలో ఉన్న ప్రిన్సిపాల్ డీసీఓలతో మాట్లాడి తెలుసుకున్నారు.

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్షలు

నవతెలంగాణ -వనపర్తి

గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సోమవారం వనపర్తి పట్టణంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. టీఎస్ యూటీఎఫ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసనదీక్షలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య మాట్లాడారు. గురుకుల పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలన్నారు. పనివత్తిడి, మానసిక వత్తిడి నుండి విముక్తి కల్పించాలన్నారు. కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీలను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఫారటీ స్కేల్స్ అమలు చేయాలని, వార్డెన్, కేర్ టేకర్ ను నియమించాలని, హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలని, అన్ని గురుకుల పాఠశాలలకు ఒకే సమయపాలన అమలు చేయాలని కోరారు. ఆయా పాఠశాలలో మౌలిక వసతులు, గురుకుల పాఠశాలకు సొంత భవనాలు



నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్.శంకర్, శివకృష్ణ అధ్యక్షత వహించగా డి.రవి, ఆంజనేయులు, ప్రవీణ్, మేగరాజు, యాదగిరి, కార్తిక్, నందిని, లక్ష్మీ, లోకేష్ తదితరులతో పాటు, టీఎస్ యూటీఎఫ్ నాయకులు హమీద్, శ్రీనివాస్ గౌడ్, బి.వెంకటేష్, తిమ్మప్ప, వెంకటేశ్వర్లు, రామన్ గౌడు, వెంకటయ్య ప్రజాగాయకుడు రాజారాం ప్రకాష్, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి జూరాల కాలువలో ట్రాక్టర్ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

నవ తెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రం జర్నలిస్ట్ కాలనీ సమీపంలో జూరాల ప్రధాన ఎడమ కాలువలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తాపడడంతో డ్రైవర్ గాయపడినట్లు ఎస్సై జగదీష్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం 5గంటల సమయంలో



రంగాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి విజయ్ అనే వ్యక్తి పెబ్బేరు సంత బజారులో నివాసం ఉంటున్నాడు. కంచిరావుపల్లి దగ్గర వారి వ్యవసాయ పొలంలో పొలం దున్ని ఇంటికి వస్తుండగా అదుపుతప్పి జూరాల కాలంలో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయ్‌కి నడుము భాగంలో గాయాలవడంతో ట్రాక్టర్ కింద ఇరుక్కుని కేకలు వేయడంతో గమనించిన భానుప్రసాద్, పురుషోత్తం, రవి తదితరులు అతన్ని బయటకు తీసినట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌లో డ్రైవర్ విజయ్‌ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అ మెయిన్ కెనాల్‌కు గ్రైడ్వాల్ లేకపోవడంతో ప్రమాదం...

అదుపుతప్పి ట్రాక్టర్ జూరాల మెయిన్ కెనాల్‌లో బోల్తాపడ్డ సంఘటనలో కెనాల్కు గ్రైడ్వాల్ లేకపోవడంతో ట్రాక్టర్ కెనాల్‌లో పడింది. ప్రమాదం తీవ్రమైనది అయినప్పటికీ డ్రైవర్ విజయ్ ప్రాణాలతో బయటపడ్డాడు. దాదాపు 20 అడుగులకు పైగా కెనాల్ లోతులో ట్రాక్టర్ పల్టీలు కొట్టి బోల్తా పడింది. వనపర్తి నుండి వచ్చే వాహనాలు పెబ్బేరు సంత వైపు జర్నలిస్ట్ కాలనీ మీదుగా వాహనాలు వెళ్తుంటాయి. ఇటీవల మున్సిపాలిటీ అధికారులు చౌడేశ్వరి దేవి



జాతర ఉత్సవాల సందర్భంగా రహదారిని ఏర్పాటు చేయడంతో వాహనాల రద్దీ ఎక్కువగా అయింది. గ్రైడ్వాల్ లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని కెనాల్‌కు గ్రైడ్వాల్ నిర్మించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

కిషన్ రావు సొంత ఖర్చుతో విద్య వాలంటరీ నియమాకం

నవతెలంగాణ- పెంట్లవెల్లి

కొండూరు ప్రాథమిక పాఠశాలకు కిషన్ రావు సేవలు ఎల్లవేళలా అవసరమని పాఠశాల చైర్మన్ ఎల్లగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో కొండూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకుతన సొంత ఖర్చులతో విద్య వాలంటరిని నియమించిన కిషన్ రావు నియమించారు. పాఠశాల చైర్మన్ ఎల్లగౌడ్ ప్రోత్సాహంతో రెండవ సారి విద్య వాలంటరిని నియమించడంతో వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు,. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ కొండూరు ప్రాథమిక పాఠశాలనుంచిప్రతి ఏటా గురుకుల సీట్లు20కి పైగా సాధిస్తున్నదున మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు తొడుపడుతుందన్నారు. ఈ విద్య సంవత్సరం శంకర్ అనే విద్యా వాలంటరీని నియమించి వారి యొక్క ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ మంచి సేవా దృక్పథం గల వ్యక్తి కిషన్ రావు సేవలు మా పాఠశాలకు ఎల్లవేళలా అవసరమని, వారు మా పై పెట్టుకున్న నమ్మకాని నెరవేర్చి దిశగా మేము ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, రుహీన బేగం, వరలక్ష్మి పాల్గొన్నారు.



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకూ పోరాటం



నవ తెలంగాణ- కల్వకుర్తి టౌన్

సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ అన్నారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర సోమవారం సాయంత్రం కల్వకుర్తికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగులు ఈ రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం సాధన కోసం ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిపిఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేష్, జిల్లా అధ్యక్షులు బీరం అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ ప్రసాద్, భావాండ్ల వెంకటేష్, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోండి



పదర: కొత్తగా పట్టాదారులు, పాస్ పుస్తకాలు పొందిన వారు రైతు బీమా కోసం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులని కలిసి దరఖాస్తులు చేసుకోవాలని పదరా సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్ రైతులను కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటనలో విడుదల చేస్తూ ఆగస్టు 5 తేదీ లోపల హారులైన అందరూ పట్టా పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాసు బుక్ పాస్ ఫోటోలు జిరాక్స్ కాపీలను తీసుకొని దరఖాస్తు ఫారంతో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని వారు తెలిపారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఆపదలో ఆసరాగా మాజీ సర్పంచ్ శేఖర్

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోని పల్లి గ్రామానికి చెందిన రాజు హైదరాబాధ్ లోని రామంతపూర్ లో బిల్డింగ్ పనులు చేస్తూ ప్రమాదవాత్తూ బ్లాస్ట్ జరగడంతో గాయడాడు. హైదరాబాద్ ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజును కుప్ప గండ్ల మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్ సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ .5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పవన్ తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషను ను సందర్శించిన సీఐ, డీఎస్పి

నవ తెలంగాణ- వంగూరు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సోమ నరసయ్య డిఎస్పి శంకర్ సోమవారం వంగూరు మండలా పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించిప్పటికప్పుడు ప్రజల సమస్యలను సేవించి పరిష్కరించడంలో ముందు ఉండాలని వారు సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల అలసత్వం నిర్వహించకుండా వెంబడే వారి పట్ల శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తు తెలియని కొత్త వారు తమ కాలనీలలో తిరిగి నట్లయితే అనుమానస్పదంగా గుర్తించి వెంటనే 100కు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు.పెద్ద గ్రామాలలో సీసీ కెమెరాలు నిర్వహించి నిఘా పెట్టాలని సూచించారు. దాతలు ఎవరైనా ఉంటే కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు కృషికి ముందుకు రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇరువురి మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ- వంగూరు

వంగూరు మండలం మచినేనిపల్లి గ్రామంలో ఆర్యపల్లి సుజాత(38)అనే మహిళ మరియు గుర్రం హనుమంతు(75)అనే వ్యక్తి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇరువురి మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని రైతు బీమా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ ది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్ కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి దేవా మల్లేష్ దేవేందర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..



కొల్లాపూర్ : బీఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు.. సోమవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని చుక్కా యిపల్లి 2 ,3 వార్డులకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 40 మంది నాయకులు,యువకులు ఎమ్మెల్యే వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత వేతనాలు పెంచాలి

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని తెలంగాణ స్కూల్స్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 27 వేల రూపాయలు చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, రాష్ట్ర నాయకులు ఘట్టన్న, బాల గౌడు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ ,అర్జున్ మామడల్లి రామస్వామి, నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్ ,నారాయణ, నిరంజన్, పుల్లయ్య, జయమ్మ ,అర్ధారశి నారాయణ, ఈశ్వరమ్మ ,రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ



నవతెలంగాణ- కందనూలు

గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు సామాజిక ఆర్థిక భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ, జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో గాంధీపార్కు లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల నిరంతర కృషి వలన గురుకుల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అత్యద్భుత ఫలితాలను సాధిస్తున్నారనీ తెలిపారు. కానీ ఉపాధ్యాయుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని, ఉపాధ్యాయులకు సామాజిక ఆర్థిక భద్రత లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. శాశ్వత నియామకాలు లేకుండా కాంట్రాక్టు గెస్ట్ పేరిట కొనసాగుతున్న ఉపాధ్యాయులకు కనీస మూలవేతనం అమలు చేయాలని, హెల్త్ కార్డుల మంజూరీ, మెడికల్ రీయింబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని, హాస్టల్ నిర్వహణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను మినహాయించి కేర్ టేకర్లను, వార్డెన్లను నియమించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య మాట్లాడుతూ పోరాటాల వల్లనే సమస్యలు పరిష్కారమవుతాయని కనుక సమస్యల పరిష్కారానికై టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఆగస్టు 5 న హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో ప్రతీ సోషల్ వెల్ఫేర్, మహాత్మా జ్యోతీబాపూలే బీసీ గురుకుల, ట్రైబల్ వెల్ఫేర్ మరియు మైనారిటీ గురుకులాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.నిరసన దీక్షల్లో జిల్లా కార్యదర్శులు పి.రామేశ్వరయ్య, ఆర్.లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూప్రసాద్, పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు డి.శేషగిరి,జి.బాల్ రాజు,బి.పరమేశ్వర్, వి.నాగభూషణ్ మరియు అధిక సంఖ్యలో గురుకులాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్చంపేట తహసీల్దార్ భారస కార్యకర్తగా వ్యవహరిస్తున్నాడు

- పంట నష్ట పరిహారం ఇవ్వాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ



నవ తెలంగాణ- అచ్చంపేట

అచ్చంపేట తాసిల్దార్ కృష్ణయ్య భారత రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ కార్యకర్తగా వ్యవహరి స్తున్నాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలో తాసిల్దారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ...., కౌలు రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామంలోని సర్వేనెంబర్ 334 లోని ఐదు ఎకరాల భూమిని యజమాని సుభాష్ రెడ్డి సత్య గురువయ్య అనే వ్యక్తులకు కౌలుకి ఇచ్చాడు వారు. ఐదు ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారు. కౌలు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అచ్చంపేట తాసిల్దారు సిద్దాపూర్ ఎస్సై సహకారంతో అర్ధరాత్రి పత్తి పంటను ధ్వంసం చేశారని వీరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తుందనితో ఎమ్మెల్యే ఈ విధంగా పేదలకు ఇళ్లస్థలాలు అంటూ డ్రామా ఆడుతున్నాడని పేద ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నానని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరుగుతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుం దన్నారు. అధికార పార్టీ అండ చూసుకొని రెవెన్యూ అధికారులు పోలీసులు పేదలను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని ఈ విధానాన్ని ఎమ్మెల్యే మార్చుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరసయ్య యాదవ్ సీనియర్ న్యాయవాది రాజేందర్ మాజీ ఎంపీపీ రామనాథం స్థానిక కాంగ్రెస్ నాయకులు రాము సీతారాం తదితరులు ఉన్నారు.

జ్యోతిరావుపూలే, మహేందర్ నాథ్ విగ్రహావిష్కరణకు భూమి పూజ



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో సోమ వారం ఐలమ్మ విగ్రహం పక్కన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు జ్యోతిరావు పూలే,మాజీ మంత్రి మహేందర్ నాథ్ విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక మానికి మహేందర్ నాథ్ తనయుడు కర్ణాటక డిజిపి డాక్టర్ రవీందర్ నాథ్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామానికి చెందిన దళిత నాయకుడు. న్యాయవాది, ఉపాధ్యాయుడు అయినా మహేందర్ నాథ్ అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసి మండలానికి వన్నెతెచ్చారని ఆయన అన్నారు. ఆయన ఎప్పుడూ విద్యను నమ్ముకుని బతికేవాడని అందుకే దళిత బడుగు బలహీన వర్గాల కోసం నాగర్ కర్నూల్ లో పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాబుద్దులు నేర్పిన మహెూన్నత వ్యక్తి మహేందర్ నాథ్ అని ఆయన కోనీయాడారు. అనంతరం కర్ణాటక డిజిపి డాక్టర్ రవీంద్రనాథ్ను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, దండు నర్సింహు, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచిగా ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ జెడ్పిటిసి మురళీధర్ మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, బధ్య నాయక్, ఎంపీటీసీలు రవి కుమార్, శశికళ శివశంకర్, గాదరి చంద్రశేఖర్, అశోక్ రెడ్డి, డాక్టర్ కురుమూర్తి, కొల్లే ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'మహేంద్రనాథ్ అడుగుజాడల్లో నడుద్దాం '

సమైక్య రాష్ట్ర మాజీ ఆర్థికమంత్రివర్యులు పుట్టపాగా మహేంద్రనాథ్ సేవలు మరువలేనివని ఆయన ఆశయ సాధనలో నడవాలని తనయుడు కర్ణాటక డిజిపి డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని స్వగ్రామమైన జొన్నల బొగుడ గ్రామంలో మాజీ మంత్రి మహేందర్ నాథ్18వ వర్ధంతి వర్ధంతిని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు ఆయన సమాధి దగ్గరికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఇందిరా రవినాయక్ ఏ. బాలరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్, రవీందర్, టీచర్ ఎస్. బాలరాజు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కురుమూర్తి, మాజీ జెడ్పిటిసి మురళీధర్,బధ్య నాయక్ ,డాక్టర్ ప్రధానో పాధ్యాయులు ప్రకాష్,మురళి,పాల్గొన్నారు.

'ప్రభుత్వం దిగిరాకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం'



కందనూలు : గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు బిక్షం ఎత్తుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య కాసిం రాము కృష్ణయ్య వెంకటరెడ్డి తిరుపతయ్యఆరిఫ్ వెంకట స్వామి కృష్ణయ్య వెంకటయ్య భాస్కర్, వీరేంద్ర, నారాయణ బాలస్వామి, అలివేల, మంగమ్మ, తిరుపతమ్మ ,కృష్ణమ్మ పాల్గొన్నారు

కొల్లాపూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు 26వేల వేతనం ఇవ్వాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం రోజు కొల్లాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు 12 వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆవాస్ జిల్లా నాయకులు ఎండి సలీం, బాలేశ్వం, గ్రామ పంచా యతీ కార్మికులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఈజీఎస్ కార్మికులు(పోటీ కార్మికులు) సోమవారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనులు చేస్తుండడంతో విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ జి పి కార్మికులు ఆ గ్రామానికి చేరుకొని పోటీ కార్మికులకు దండం పెట్టి వేడుకుని రోడ్డుపై బైఠాయించి శాంతియుతంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఏం విజయ్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండల అధ్యక్షులు ఎండి సైదులు, ఉపాధ్యక్షులు వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, రాములు, లక్ష్మయ్య వీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు12వ రోజు సమ్మెలో భాగంగా ఒంటి కాలు పై నిలుచుని నిరసన తెలియపరిచారు కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి సురేష్ మల్లేష్ రుక్మదిన్ దస్తగిరి కుర్మయ్య వెంకటయ్య సాయిలు కృష్ణయ్య లక్ష్మయ్య నర్సింహ రామేశ్వరమ్మ, చిట్టెమ్మ, ఎల్లమ్మ, తిరుపతమ్మ ,ముత్యాలమ్మ లక్ష్మి మశమ్మ నర్సమ్మ ,చెన్నమ్మ, బక్కమ్మ ,ఉసమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఈమ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వ హించారు. రాస్తారోకో కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ , గ్రామ పంచాయతీ సైడ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు కొండయ్య నాయకులు శంకరు పర్వతాలు ముస్తఫా బాలయ్య బాలయ్య గౌరమ్మ శాంతమ్మ పాల్గొన్నారు.

వంగూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్ అన్నారు. వంగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అధ్యక్షులు మంత్రి వెంకటయ్య, పాల్గొన్నారు.

కల్వకుర్తి : గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26, వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సోమవారం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, బాలస్వామి, అశోక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో పంచాయతీ వర్కర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు సోమవారం వారి దగ్గరికి వెళ్లి కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఏదుల రామకృష్ణ, ఎల్ల స్వామి, నాయకులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు ,కృష్ణయ్య మాసూమ్, చందు, ఈశ్వరయ్య, ఈశ్వర్, అం బులమ్మ, దేవమ్మ చెన్నమ్మ, పెంటమ్మ, శాలమ్మ పాల్గొన్నారు.

కోడేరు : గ్రామపంచాయతీ కార్మికులు తలపెట్టిన సమ్మె కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మద్దతు తెలిపారు.

వెల్దండ : సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారంతో 12 రోజులకు చేరాయి. కార్యక్రమంలో మురళి , లక్ష్మీనారాయణ, యాదయ్య , కృష్ణయ్య , రాజేష్ , నీలమ్మ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్ : ఎమ్మెల్యే



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన రైతుల నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ... రైతు బాంధవుడు కేసీఆర్, రైతుల వ్యతిరేకి రేవంత్ మూడు గంటలు ఇస్తే సరిపోతుందని రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతరేకంగా ఉప్పునుంతల మండల కేంద్రంలో నిర్వహించిన రైతుల నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు కావాల్సింది మూడు గంటల కరెంటు కాదు మూడు పంటలు కావాలని కోరుకుంటున్నారని, రైతులు మూడు పంటలు పండిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ భూపాల్ రావు, పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీను, చిన్న జంగయ్య, ఎల్లయ్య సుధాకర్, బాలస్వామి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆగస్టు 12న చలో హైదరాబాద్



కందనూలు : తెలంగాణ రాష్ట్రంలోని లక్షా ఎనభై వేల సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు శాపంగా మారిన సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల గుండా నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర రెండవ రోజు నాగర్కర్నూల్ జిల్లాలో కొనసాగింది.ఈ యాత్రకు మద్దతుగా జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్లలోని సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ నుండి బస్టాండ్ కూడలి వరకు సిపిఎస్ ఉద్యోగుల భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గారు, కోశాధికారి నరేష్ గౌడ్, బ్యంగి కృష్ణ ప్రసాద్ జిల్లా నాయకులు బీరం అమరేందర్ రెడ్డి, లక్ష్మీనరసింహారావు, కే శ్రీనివాసులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



నవతెలంగాణ- కల్వకుర్తి

మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసీ డిఎం శ్రీకాంత్‌కు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక విద్యార్థులు గ్రామస్తులు అనేక ఇబ్బందులు, పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉన్నత అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా డిఎం హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

పెద్దమ్మతల్లి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల పరిధి లోని తాడూరు గ్రామంలో నిర్వహి ంచిన శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకుని, అమ్మవారి యొక్క ఆశీర్వాదం ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కుట్రలు చేస్తే సహించం



బల్మూరు : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కుట్రలు చేస్తే సహించేది లేదని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో మాల మహానాడు కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గతంలోనే సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్మానం చేసినప్పటికీ సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టేలా ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ పార్టీలు ఒక సామాజిక వర్గానికే వర్గీకరణకు వత్తాసు పలుకుతూ కుల చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వర్గీకరణ విషయంపై పార్టీల వైఖరి మార్చుకోకపోతే ఏ పార్టీకైనా మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా పంచాలని పిలుపునిచ్చారు. అనంతరం మాల మహానాడు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లికంటి పాండు, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి కురుమయ్య, గోరటి సైదులు, ప్రధాన కార్యదర్శిగా గోరటి మస్తాన్, కార్యదర్శులుగా పిల్లి శ్రీను, సల్వాది లక్ష్మయ్య, పోగుల రవి, మద్దెల గంగాధర్, సాయిని లక్ష్మయ్య, అధికార ప్రతినిధి కేశముల్లా వెంకటనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంటు పాతుకుల సాయిరాం, కోశాధికారి ఇమ్మడి మల్లేష్ గౌరవ సలహాదారులు షాయిని కురుమయ్య, గోరటి శ్రీనివాసులు, పంబ బాలరాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భీసమొల్ల ఆనంద్, మంచాల లక్ష్మీపతి, వెనుపోతుల అనిల్ కుమార్, కిన్నెర పాండు, సింగిల్ విండో వైస్ చైర్మన్ సాయిని కురుమయ్య, గోరటి సుదర్శన్, పుల్లయ్య పాల్గొన్నారు.

మంతటి నారాయణకు బంగారు నంది అవార్డు



అచ్చంపేట రూరల్ : జులై 2023 సోమవారం ఫాదర్స్ డే సంద ర్భంగా జి.సి.ఎస్.వల్లూరి ఇంట ర్నేషనల్ సంస్థ వారిచే సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ దామోదర్ కొల్లేటి, సెన్సార్ సెంట్రల్ బోర్డ్ కమిటీ సభ్యుడు ఉపేందర్, డిఆర్డిఏ ఆఫీసర్ శ్రీనివాసులు, నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ వి.ఆర్.శ్రీనివాస రాజుల చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్డ్ హెచ్.ఎం. మంతటి నారాయణకు బంగారు నంది అవార్డును ప్రధానం చేసినరని ఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి వివిధ రంగాలలో కృషి చేసిన వారికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎం. నారాయణ మాట్లాడుతూ తనకు కలగా మిగిలిన బంగారు నంది అవార్డును ఈ రూపాన వరించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తాను ఏ పాఠశాలల్లో పనిచేసిన అక్కడి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎనలేని కృషి చేశానని అన్నారు. విద్యార్థులకు కావలసిన వసతులను, పాఠశాలకు భౌతిక వనరులైన బెంచీలు, కుర్చీలు, బీరువాలు, ఆఫీస్ చైన్ చైర్స్, మైక్ సెట్స్ అలాగే పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళ,ప్యాడ్స్, కంపాక్స్ బాక్సులు, బ్యాగులు మరియు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు, గ్లాసులు, ట్రై, బెల్టులు, గుర్తింపు కార్డులు దాతల నుండి సేకరించి ఇప్పించడం జరిగిందనీ తెలిపారు. పాఠశాలకు అప్పటి కలెక్టర్ శ్రీదేవి మేడం, జాయింట్ కలెక్టర్ , ఎమ్మెల్యే, డీఈవో, ఎంపీపీ , జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి ,గ్రామ పెద్దలచే మొక్కలు నాటించారు. హరితవనానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అనే నామకరణంతో ఒక బోర్డు కూడా ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ విధంగా 2008లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను, 2012లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, 2016లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నానీ అన్నార్ను. ఇవే కాక దాదాపు 30 అవార్డులు వివిధ స్వచ్చంద సంస్థలచే అందుకోవడం జరిగిందినీ వీటన్నింటిని పరిగణలోనికి తీసుకుని జి.సి ఎస్ వల్లూరి నేషనల్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే బంగారు నంది అవార్డు, ప్రశంసా పత్రము, శాలువా, పూలమాలతో సత్కరించారనీ అన్నారు. అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు మంతటి క్రాంతి కుమార్, మంతటి ఉదయ్ కుమారి, మంతటి శ్రావణ్ కుమార్, మంతటి కల్పన, మంతటి భరత్ కుమార్,మంత టి శిరీష, మంతటి ఉదయ్ కుమార్, పి మనోహర్ జిల్లా రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు,పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , గౌరవ అధ్యక్షులు రామచంద్ర రావు , పత్రిక సంపాదకులు సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున , జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున రావు, జిల్లా జి.హెచ్.ఎం.ల సంఘం అధ్యక్షులు జే. శ్రీనివాసరెడ్డి, ఎం శ్రీనివాసులు, మిత్రమండలి వాకర్స్ శివసాయి నగర్ కాలనీ వాసులు లక్ష్మారెడ్డి, రవికుమార్, కృష్ణయ్య టి పి, వెంకటేష్, రవి, ఉమాశంకర్, జంగయ్య, యాదయ్యలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో సోమవారం రోజున బీసీ సంఘాల సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలు 60 శాతం ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలని డిమాండ్ చేశారు, ఉదయపూర్ లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ బీసీలకు 50 శాతం సీట్లు ఇస్తామని డిక్లరేషన్ చేశారన్నారు. అదేవిధంగా మిగతా ప్రధాన రాజకీయ పార్టీలు జనాభా దమాషా ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలని అన్నారు, నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించి ప్రతి రాజకీయ పార్టీ బీసీలకే టికెట్ కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్, రాము, సంగీత్, వంశీ, నాగరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రేపటి ధర్నాను జయప్రదం చేయండి

- జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ



మల్లకల్ : ఎర్ర తెగులు వైరస్ సోకి అలాగే సుంకు రాకుండా నష్టపోయిన సీడ్ పత్తి రైతులకు నష్టపరిహారంతో పాటు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ధన్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ తెలిపారు. సోమవారం ఆయన రైతులతో మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు గత 30 సంవత్సరాల నుంచి సాగు సీడ్ పత్తి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 2015 17. 18. 2022 సంవత్సరాలలో ఎర్ర తెగులు సోకి, అధిక వర్షాల కారణంగా లక్షల్లో పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయిన ఇప్పటివరకు దీనిపైన కంపెనీలు, ప్రభు త్వం గాని సరైన రీతిలో స్పందించడం లేదని వాపోయారు. ప్రతి సంవత్సరం నష్టపోవడం అప్పుల ఊబిలో కూరుకుపోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడి రైతుల సమస్యల పరిష్కారంతో పాటు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నెల 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరగబోయే ధర్నాను రైతు సోదరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమనికి రైతుసంగంరాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్, ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు సారంపలి మల్లారెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామేలు , నాగేష్ , తిమ్మప్ప, బుచ్చన్న , గంగన్న , కర్రెప్ప , దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్



కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు చమర గీతం పాడే సమయం ఆసన్నమైందని... ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం గుండుమల్ మండలంలోని బలుబద్రాయ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తును అందిస్తుందని, రూ. 2 లక్షల రుణ మాఫీని ఏకకాలంలో చేస్తుందని, సిలిండర్ కేవలం రూ.500 రూపాయలకే ఇస్తుందని, చేయూత పథకం ద్వారా నాలుగు వేల పింఛన్‌ను అందించనున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు దాటిన విద్యార్థినిలకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణా సదుపాయం, ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు రూ.5 లక్షల అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, కోస్గి మున్సిపాలిటీ కౌన్సిలర్లు గోవర్ధన్ రెడ్డి, భాను నాయక్ ఇద్రీస్, మున్సిపాలిటీ అధ్యక్షులు బెజ్జు రాములు, యువజన అధ్యక్షులు టెంట్ నరసింహ, ఎంపీటీసీ విక్రం రెడ్డి, నాగులపల్లి నరేందర్, రాఘవరెడ్డి, సుధాకర్, అశోక్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : టీఎస్ యూటీఎఫ్



నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపుమేరకు సోమవారం గురుకులాల విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై స్థానిక మున్సిపల్ పార్క్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో జిల్లా అధ్యక్షులు కే. శివ రాములు మాట్లాడుతూ అన్ని గురుకులాల్లో బదిలీలు, పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, గురుకుల ఉపాధ్యాయులపై పని భారం, మానసిక ఒత్తిడి తగ్గించాలని, తదితర ఉపాధ్యాయులతో సమానంగా హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే 12 నెలల వేతనం చెల్లించాలని, అన్ని గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అన్ని సొసైటీల్లో ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, ఆదివారం, పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్ ఆఫ్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెంపు ఉత్తర్వులు వెంటనే చెల్లించాలని కోరారు. పై సమస్యలు పరిష్కారం కానిచో ఆగస్టు 5న హైదరాబాదులో గురుకుల ఉపాధ్యాయుల మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోరాట కార్యక్రమంలో అన్ని సొసైటీల గురుకుల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. బాలాజీ ,కోశాధికారి కే భీమయ్య, జిల్లా కార్యదర్శి గోవిందు,గురుకుల ఉపాధ్యాయులు టీ. రమేష్ , హరిప్రసాద్, శ్రీనివాసులు, జే. ఆనంద్, వీ. నరేష్, ఎం. అరుణ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. సోమవారం సర్పంచ్ సుమంగళ గ్రామస్తులకు ట్యాంకర్ సహాయంతో నీటిని సరఫరా చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు నీటి సమస్య తలెత్తకుండా తనవంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామంలో నీటి ఎద్దడి ఉంటుందని పేర్కొన్నారు. ఇది గమనించి ట్యాంకర్ ద్వారా ప్రజలకు నీరు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి : పీఆర్టీయూ టీఎస్

నారాయణపేట టౌన్ : గత కొన్ని రోజులుగా పార్ట్ టైం స్వీపర్లు తమ న్యాయమైన సమస్యల సాధనకోసం నిరసనలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపార్ల సమస్యల పరిష్కారంకు ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, గౌ.అధ్యక్షులు లక్ష్మారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని జీతంతో పనిచేస్తూ పాఠశాలలు పరిశుభ్రంగా,అందంగా ఉంచుటలో తమవంతు కృషి చేస్తున్న పార్ట్ టైం స్వీపర్ల డిమాండ్స్ న్యాయమైనవి అన్నారు. ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : డీసీఆర్బీ డీఎస్పీ

నారాయణపేటటౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయంలో డీసీఆర్బి డీఎస్పీ వెంకటేశ్వరరావు స్వీకరించారు. 5 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. బాధితుల నుంచి వచ్చిన వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని సూచిం చారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎటువంటి ఫిర్యాదులు అయినా పెండింగ్లో ఉంటే పెండింగ్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పోలీసు అధికారులు బాధితులకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా తెలుపి పిటిషన్ కు సంబంధించి ఫీడ్ బ్యాక్‌ను తెలుపుతూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో పోలీసు వారి డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కోస్గి : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా గుండుమల్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ర్యాలీగా రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల్లో దేవున్ని చూస్తున్న సీఎం కేసీఆర్ కావాలా.... రైతుల్ని రాబంధుల్లా చూస్తున్న కాంగ్రెస్ పార్టీ కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు.వ్యవసాయానికి నిరంతర విద్యుత్ వద్దన్నందుకు పీసీసీ అధ్యక్షుడు రేవంత రెడ్డి చెంపలు వేసుకుని, ముక్కు నేలకురాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ద్రోహి, కర్షక వ్యతిరేకి రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పే వరకు గ్రామాల్లో తిరగనీయవద్దని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగానే రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్,పెట్టుబడి సాయం, రైతు బీమా, సబ్సిడీపై విత్తనాల సరఫరా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకుంటున్నదని అన్నారు. అంతకుముందు కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలోని ఏడవ వార్డులో రూ.10 లక్షలతో బీసీ కాలనీ నుంచి ముంగిమళ్ల గ్రామం వరకు రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఆరవ వార్డులో రూ.60 లక్షలతో మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, మున్సిపాలిటీ చైర్మన్ మేకల శిరీష రాజేష్, మున్సిపాలిటీ కమిషనర్ శశిధర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీమ్‌రెడ్డి, వైస్‌చైర్మన్ వేణుగోపాల్ , మార్కె ట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బందెప్ప, జనార్ధన్,రాష్ట్రం బాలరాజ్, ఓం ప్రకాష్, వెంకటయ్య, శంకరయ్య, మేకల రాజేష్, గుండు మాల్ సర్పంచ్ విజయలక్ష్మి, వెంకట్ , నర్సిములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కావాలో.. బీఆర్ఎస్ కావాలో తేల్చుకోండి

గట్టు : కాంగ్రెస్ కావాలో.. బీఆర్ఎస్ కావాలో రైతులు తేల్చుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు ..సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన సమావేశానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల


కోస్గిలో..

కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గతంలో కరువు కాటకాలకు నిలమైన ఈ ప్రాంతంలో నీటి సౌకర్యం లేక రైతులకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోన్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఈ తొమ్మిదేళ్లలో రైతులకు వ్యవసాయం పండించుకోవడానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ పెట్టుబడి సహాయం కింద రైతుబంధు ,సాగునీరందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, గట్టు మండల అధ్యక్షుడు రైతు బంధు సమితి అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ, కో ఆప్షన్ మెంబర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప, అంగడి బసవరాజ్, రాము, ఆలీ, సురేష్, హనుమంత్‌రెడ్డి, వెంకటన్న గౌడ్ , శ్రీనివాస్‌రెడ్డి, నారా యణ, తిమ్మప్ప, యూత్ మండలం అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కోస్గిలో..


గట్టులో..

జీపీ కార్మికులకు సమ్మెకు వివిధ పార్టీల మద్దతు


నారాయణపేటలో..


ధన్వాడలో..



మాగనూర్‌లో..

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షలకు సీఐటీయూ, టీడీపీ,సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ నాయకులు సోమవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయపరమైన సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ వస్తే ధర్నాలు, రాస్తారోకోలు ఉండవని అన్ని శాఖల ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని అన్నారని, తెలంగాణ ఏర్పడ్డాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందగా ఉందని అన్నారు. ప్రభుత్వం వేంటనే స్పందించి కార్మికుల డిమాండ్ లను అమలు చేయాలని, లేనిచో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కన్నప్ప, సీఐటీయూ మండల కార్య దర్శి జోషి, తయప్ప, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు, గ్రామ పంచా యతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె..



మక్తల్‌లో..

మక్తల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ నారాయణపేట జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ హెచ్చరించారు.మక్తల్ మండల్ పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారంనాటికి 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ జులై 6 నుంచి ప్రారంభమైన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ప్రభుత్వం స్పందించే వరకు కొనసాగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా పోటీగా కార్మికులను తెచ్చి పని చేయించుకుంటామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో మక్తల్ మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రప్ప కార్మికులు పాల్గొన్నారు.

మగనూర్: మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం మాగనూరు తాహసీల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు వెంకటప్ప, కార్యదర్శి నాగేష్, మారెప్ప, భీమేష్, లక్ష్మప్ప, వివిధ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

ధన్వాడ : పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. వెంటనే పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ మీ హామీలను నెరవేర్చకపోతే ఇంకో నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మీ డిమాండ్‌లను పరిష్కారిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జీ.శివకుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఊసు బాలకృష్ణ , పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ధన్వాడ మండల కోశధికారి ఒగ్గు వెంకట్రాములు, మైనార్టీ మండల అధ్యక్షుడు ఖదీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక విభాగ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, రాజు, వెంకట పురం రాము గౌడ్, యూసుఫ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిట్టేం రాఘవెందర్ రెడ్డి,కుర్వ నవీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేస్తూ సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ పాల్గొని మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకొని సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆశన్న పాల్గొని మద్దతు తెలిపి జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాట ఆలపించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు జీపీ మండల ఉపాధ్యక్షుడు ఎస్ఎచ్ మద్దిలేటి, అఖిల్, మద్దిలేటి, ఎజెంద్ర, మహేష్, శివానందు, సురేష్, గిడ్డమ్మ, ఏమెలమ్మ తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..

రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకెళ్లాలి

- మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు
- రాజకీయ భవిష్యత్ కార్యచరణపై సమావేశం

ధరూర్ : రాబోయే రోజుల్లో బహుజన రాజాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాజకీయ భవిష్యత్ కార్యాచరపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నడిగడ్డలో రాజకీయ పరిస్థితులపై చర్చలు నిర్వహించి, రాబోయే రోజుల్లో నడిగడ్డ ప్రాంతంలో బహుజన రాజాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సమావేశంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ



గౌరవ అధ్యక్షులు ఎల్లప్ప,అధ్యక్షుడు గుడిసె శివన్న,ఉపాధ్యక్షుడు నాగేష్,కార్యదర్శి మాలింగప్ప, సహాయ కార్యదర్శి ప్యాట్ల రాములు, కోశాధికారి రమేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మల్లేష్, మహాదేవ్ నాయకులు వెంకటన్నలాలు ప్రసాద్,శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని వాహనాలకు వేలం

- అదనపు ఎస్పీ నాగేంద్రుడు

నారాయణపేటటౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. జిల్లా పోలీసు శాఖ తనిఖీలలో పట్టుబడ్డ , వదిలివేయబడిన, దొరికిన వాహనాలను ఎవరూ తీసుకెళ్లకపోవడంతో వాటిని బహిరంగ వేలం వేయనున్నట్లు అదనపు ఎస్పీ నాగేంద్రుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖ ఆధీనంలో 33 వాహనాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో1 ఆటో, 32 ద్విచక్ర వాహనాలు, మొత్తం 33 వాహనాలు ఉన్నట్లు వివరించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వాహనాలను ఉంచినట్లు తెలిపారు. ఇందులో ఎవరివైన వాహనాలు ఉంటే ఆ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేసన్ నెంబర్, ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్టిఫికట్లు తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నేరుగా నోడల్ అధికారి డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, ఆర్ఐ కృష్ణయ్య (ఎంటిఓ), నారాయణపేట సెల్ నంబర్ 8712670390 ను సంప్రదించాలన్నారు. ఈ వాహనాలను ఎవరూ స్వీకరించని పక్షంలో వాటినీ తేదీ : 24 జులై 2023 సోమవారం చట్టప్రకారం బహిరంగ వేలం వేయబడుతుందని అదనపు ఎస్పీ తెలిపారు.

కొండపల్లి కళాకారులకు నంది అవార్డు



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన రంగస్థల కళాకారులు ధర్మన్న,రాముడు టీజేఎస్ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బంగారు నంది అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ధర్మన్న, రాముడు నాటక రంగానికి చేసిన సేవలకు గుర్తుగా వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వీఆర్ శ్రీనివాసరాజు గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. వారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు.

17వ రోజుకు చేరిన నిరవధిక రిలే ధర్నాలు



మరికల్ : మండలంలోని చిత్తనూరు గ్రామంలో జూరాల ఆర్గానిక్ ఫార్మ్ అండ్ అగ్రో ఇండస్ట్రీస్ కంపెనీని ఏర్పాటు చేయరాదని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక రిలే ధర్నాలు సోమవారం నాటికి 17వ రోజుకు చేరాయి. ఈ రిలే ధర్నాలను ఎమ్మార్పీఎస్ పేట జిల్లా కన్వీనర్ జీర్గల్ నగేష్ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవితాలతో చెలగాటమాడితే ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,ప్రజాసంఘాల నాయకులు చూస్తూ ఊరుకోరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులకు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. చిత్తనూరులో ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు, వెంకటయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, నందిని, తిరుపతమ్మ, నవ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల రిపోర్ట్‌ల అందజేత

ఊట్కూర్ : వైద్య పరీక్షలు చేసుకున్న వారికి వైద్య పరీక్షల రిపోర్ట్ కార్డ్స్ పంపిణీ చేసినట్లు స్థానిక సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిన్నపార్ల గ్రామంలో గత నెల రైతు వేదికలో లేబర్‌కార్డ్ ఉన్న వారికి వైద్య శిబిరం నివహించారు. ఈ వైద్య శిబిరంలో 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.